శుక్రవారం 24 మే 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

పిన్నెల్లి, మురాపై
కఠిన చర్యలు తీసుకోవాలి
- డీజీపీకి దేవినేని లేఖ
6

ఇప్పటికైనా
సీఎస్‌ను తప్పించాలి
- కనకమేడల డిమాండ్
4



## వికసిత భారతానికి
# ఈ ఎన్నికలు కీలకం: మోదీ

- అభివృద్ధి చెందిన, అవినీతి రహిత భారతం కావాలని ప్రజల సంకల్పం
- ఇప్పటికే లోక్‌సభలో మెజారిటీ సాధించాం... 400 టార్గెట్ వైపు దూసుకుపోతున్నాం
- మా పదేళ్ల పాలన, సాధించిన ఫలితాలే మాకు అండ
- మాపై నమ్మకంతో ప్రజల అంచనాలు, ఆకాంక్షలు పెరిగాయి
- యువత కోసం సమగ్ర ప్రణాళిక ప్రకటిస్తాం
- కశ్మీర్ కోసం మేం చేసిన పనులతో ఓటింగ్ పెరిగింది
- మా గెలుపు ప్రజాస్వామానికి ప్రమాదమన్నది కాంగ్రెస్ దుష్ప్రచారం
- దైవశక్తి నిర్ణయం మేరకే ప్రజా సేవ చేస్తున్నానన్న ప్రధాని

2

### పొలిటికల్ పెన్‌కౌంటర్



ఈవీఎం ధ్వంసానికి పాల్పడిన తీవ్ర నేరంలో మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నారు. అరెస్టులు ఆపమంటూ గురువారం హైకోర్టునుంచి ముందస్తు బెయిలు తెచ్చుకున్నారు.

కాలమంత ఒకతీరున
ఉండదులే పిన్నెల్లీ..!
నువ్వేసిన పాపాలను
లెక్కబెట్టు జైలుకెళ్లి..!

ముందస్తు.. వెనకొస్తూ
కోర్టు బెయిలు అస్తుమస్తు
గడువు తీరిపోగానే..
తలపోటులె.. తథాస్తు!

భళిభళిరా పులినంటూ
సెగ్మెంటులో గాండ్రింపులు!
అరెస్ట్ మాట వినిపించగ
పరారయ్యె.. పిన్నెల్లులు!

జగనువెంట పాలెగాళ్లు
ఇంతగొప్ప వీరులా?
తాటాకుల చప్పుళ్లకె
బెదిరిపోవు బీరులా..!!

-మహాదేవ

# వైసీపీ ఎమ్మెల్యే పిల్లిమొగ్గలు!

ఈవీఎంను ధ్వంసం చేసి తీవ్రనేరంలో ఇరుక్కున్న మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టునుంచి బయటపడటానికి ఎన్ని పిల్లిమొగ్గలేయాలో అన్నీ వేస్తున్నాడు. గత 48 గంటలుగా పోలీసుల కళ్లుగప్పి తప్పించుకు తిరిగిన పిన్నెల్లి.. ఎట్టకేలకు గురువారం హైకోర్టులో ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పిన్నెల్లిని అరెస్ట్ చేయడానికి రాష్ట్ర పోలీస్ వ్యవస్థ ప్రదర్శించిన ప్రతాపానికి చివరకు బ్రేకుపడింది. సినీఫక్కీని తలపించేలా 48 గంటలపాటు సాగిన పిన్నెల్లి అరెస్ట్ డ్రామా ఉత్కంఠ రేకెత్తించిందనే చెప్పాలి. జూన్ 6 వరకు మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం ఆదేశించింది. పోలింగ్ రోజు ఈవీఎంను ధ్వంసం చేసిన కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న పిన్నెల్లి గురువారం ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం పిన్నెల్లి సహా పోటీ చేసిన అభ్యర్థుల ముందస్తు బెయిల్‌పై పైవిధంగా ఆదేశాలు జారీ చేసింది. గురువారం హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో.. ఈవీఎం ధ్వంసం కేసులో ఎమ్మెల్యే పిన్నెల్లికి తాత్కాలికంగా ఊరట లభించినట్లే.

- పూర్తి కథనం 3లో..

# మాచర్ల మాఫియాడాన్ పిన్నెల్లి

- సెంచరీ దాటిన భూకబ్జాలు... ఊరూవాడా పీఆర్‌కే ట్యాక్స్ వసూళ్లు
- ఐదేళ్లలో దాదాపు రూ.2000 కోట్లు స్వాహా
- తనను ప్రశ్నించేవాళ్లను పాతేయడమే పిన్నెల్లి నైజం



5

## పిన్నెల్లిని పోలీసులే తప్పించారు

- ఈవీఎం ధ్వంసం చేస్తే అరెస్ట్ చేకుండా గృహనిర్బంధమా?
- ఫిర్యాదుకు రెండు రోజుల సమయమా?
- సీఈఓకు టీడీపీ నేత వర్ల ఫిర్యాదు

- వివరాలు 4 పేజీలో..

## బడుగుల బతుకులు బుగ్గిచేసిన పిన్నెల్లి

- మాచర్లలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రక్షణ కరువు
- ఈ వర్గాలకు చెందిన ఆరుగురిని హతమార్చారు
- 79 మందిపై దాడులకు తెగబడితే, 51 మంది బడుగులే
- టీడీపీ అధికార ప్రతినిధి రఫీ ధ్వజం

- వివరాలు 6 పేజీలో..



# వికసిత భారతానికి ఈ ఎన్నికలు కీలకం: మోదీ

- అభివృద్ధి చెందిన, అవినీతి రహిత భారతం కావాలని ప్రజల సంకల్పం
- ఇప్పటికే లోక్‌సభలో మెజారిటీ సాధించాం... 400 టార్గెట్ వైపు దూసుకుపోతున్నాం
- మా పదేళ్ల పాలన, సాధించిన ఫలితాలే మాకు అండ
- మాపై నమ్మకంతో ప్రజల అంచనాలు, ఆకాంక్షలు పెరిగాయి
- యువత కోసం సమగ్ర ప్రణాళిక ప్రకటిస్తాం
- కశ్మీర్ కోసం మేం చేసిన పనులతో ఓటింగ్ పెరిగింది
- మా గెలుపు ప్రజాస్వామానికి ప్రమాదమన్నది కాంగ్రెస్ దుష్ప్రచారం
- దైవశక్తి నిర్ణయం మేరకే ప్రజా సేవ చేస్తున్నానన్న ప్రధాని

దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటి వరకు జరిగిన పోలింగ్‌లో భారతీయ జనతాపార్టీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమికి స్పష్టమైన మెజారిటీ వచ్చిందని... ఈ ఊపుతో 400 లోక్‌సభ సీట్ల లక్ష్యం వైపు ముందుకు సాగుతున్నామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష కూటమి అసత్యాలు, అలవికాని హామీలు ఈ ఎన్నికల్లో పనిచేయలేదని, గత పదేళ్లుగా తన నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చేసి చూపెట్టిన పథకాలు, ఫలితాల ఆధారంగా తమ కూటమికి లోక్‌సభలో భారీ అధిక్యత లభిస్తుందని మోదీ స్పష్టం చేశారు. దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా రూపొందించడంలో ఈ ఎన్నికలు కీలకపాత్ర వహిస్తాయని తెలుపుతూ, దేశ అభివృద్ధి, ఎన్నికలకు సంబంధించిన పలు ఇతర విషయాలపై మోదీ తమ అభిప్రాయాలను సూటిగా వివరించారు. పలు విషయాలపై మోదీ వ్యాఖ్యలు:

### గత పదేళ్ల పాలనలో సాధించిన విజయాలు

దేశ ఆర్థిక వ్యవస్థ, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం, జాతీయ ప్రయోజనాల పరిరక్షణ కోసం గత పదేళ్లలో నా నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుని అమలు చేసింది. వీటివలన అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరింది. 25 కోట్ల మంది ప్రజలను పేదరికం బారి నుంచి తప్పించగలడం నాకు ఎంతో సంతోషాన్ని కలగజేస్తోంది. కోట్లాది పేదలకు ఇళ్లు, మరుగుదొడ్లు, విద్యుత్, త్రాగునీరు, వంటగ్యాస్, ఉచిత వైద్యసేవలు అందించగలిగాం. ఇంతటి భారీ మార్పును ఎవరూ ఊహించలేదు. పేదలను ఆత్మగౌరవంతో సొంత కాళ్లపై నిలబడేలా చేయడంతో పాటు, వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తు పట్ల బలమైన నమ్మకాన్ని కలిగించాం.

### మూడు లోక్‌సభ ఎన్నికల ప్రచార అనుభవాలు

మొదటిసారిగా 2014 లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో దేశ ప్రజల ఆకాంక్షలను తెలుసుకోగలిగాను. వారు అభివృద్ధితో కూడిన మార్పును కోరుకున్నారు. 2019 ఎన్నికల ప్రచారంలో ప్రజల కళ్లలో నమ్మకంతో కూడిన ధైర్యాన్ని చూశాను. అంతకుముందు ఐదేళ్లలో మా ప్రభుత్వ పనితీరుతో ప్రజల్లో ఆ విశ్వాసం ఏర్పడింది. దీంతో వారి ఆశలు, ఆకాంక్షలు ఇంకా విస్తరించాయి. గత ఐదేళ్లుగా పలు సాహసోపేత నిర్ణయాలతో శ్రీఘ్రతర అభివృద్ధికి పునాదులు వేశాం. ఈ నేపథ్యంలో... ఈ ఎన్నికల ప్రచారంలో ప్రజల్లో అభివృద్ధి చెందిన, అవినీతి రహిత భారతం కావాలన్న బలమైన సంకల్పం స్పష్టంగా కనబడుతోంది. ఈ లక్ష్యాన్ని కేవలం భాజాపా నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వమే సాధించగలదని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారు. అందుకనే మూడోసారి కూడా కేంద్రంలో మా ప్రభుత్వమే ఉండాలని ప్రజలు బలంగా ఆశిస్తున్నారు.

### ఓటింగ్ శాతం తగ్గడంపై...

ఎన్నికల్లో ఎవరు గెలిచారు, ఎవరు ఓడారు అన్నదాని కన్నా ప్రజలు ఏమేరకు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారన్నది నా దృష్టిలో చాలా ముఖ్యం. అందుకనే నా ప్రచారం పొడువునా ప్రజలు తమ ఓటు హక్కును వాడుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఓటు వేయడం ఒక పవిత్ర బాధ్యత అని ప్రజలకు చెబుతున్నాను. ఇక బీజేపీ గెలుపు అవకాశాల గురించి మాట్లాడితే... ఇప్పటికే ఎన్డీయే కూటమి లోక్‌సభలో స్పష్టమైన మెజారిటీకి కావాల్సిన సీట్లు గెలుచుకుంది. ఈ ఊపుతో మిగిలిన దశల పోలింగ్‌లో 400 లోక్‌సభ సీట్ల లక్ష్యం వైపు సాగుతున్నాం. బీజేపీతో ప్రజలకు ఉన్న అవినావభావ సంబంధాన్ని ఎన్నికల విశ్లేషకులు, పరిశీలకులు గమనిస్తే... మా లక్ష్యాన్ని ఎన్డీయే కూటమి సాధించగలదని మాతో ఏకీభవిస్తారు.

### కశ్మీర్‌లో ఓటింగ్ పెరగడంపై...

ఈ ఎన్నికల్లో ఇప్పటి వరకు నాకు బాగా సంతోషాన్ని కలిగించిన అంశం... కశ్మీర్‌లో ఓటింగ్ బాగా జరగడం. పోలింగ్ బూత్‌ల ముందు కశ్మీరీ ప్రజలు బారులుతీరి నిలవడం చాలా మంచి పరిణామం. ఇది నాకు ఎంతో శక్తినించింది. శ్రీనగర్ లోక్‌సభ స్థానంతో పాటు బారముల్లాలో కూడా ఓటింగ్ భారీగా జరిగింది. జమ్ము - కశ్మీర్ రాష్ట్ర ప్రగతి కోసం మేం చేపట్టిన చర్యలను అక్కడి ప్రజలు అమోదించారనడానికి ఇంతకంటే సాక్ష్యం ఏం కావాలి. ఆర్టికల్ 370 ముసుగులో ఆ రాష్ట్ర ప్రజలను దశబ్దాలుగా అభివృద్ధికి దూరంగా ఉంచారు. అవినీతితో వారు విసిగెత్తిపోయారు. అదంతా నేడు గతం. వారు కోరుకున్న అభివృద్ధి కోసం అక్కడి ప్రజలు ఎంతో ఉత్సాహంతో ఈ ఎన్నికల్లో ఓటేశారని స్పష్టమైంది. ఇది శుభపరిణామం.

### నిరుద్యోగం, ద్రవ్యోల్బణం

గత పదేళ్లుగా ద్రవ్యోల్బణాన్ని బాగా అదుపు చేయగలిగాం. అంతకముందు కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీఏ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ద్రవ్యోల్బణం రెండంకెల్లో ఉండేది. మా హయాంలో ప్రపంచంలో కొన్నిచోట్ల యుద్ధాలు, ఇతర సమస్యలు ఎదురయ్యాయి. అయినా డీజిల్, పెట్రోల్ ధరలను నియంత్రించగలిగాం. అలా చేసి ఉండకపోతే ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగి సామాన్యుడి బ్రతుకు ఎంతో భారమై ఉండేది.

నేడు పేదలకు రూ.5 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నాం. జన్ ఔషధి కేంద్రాల ద్వారా అతితక్కువ ధరలకే మందులు లభిస్తున్నాయి. వివిధ వైద్యసేవల ఖర్చును బాగా తగ్గించాం. బ్యాంకు రుణాలు తక్కువ వడ్డీలకే లభిస్తున్నాయి. రైతులు గతంలో కంటే పదిరెట్ల తక్కువ ధరలకు ఎరువులు పొందుతున్నారు.

గత పదేళ్లుగా యువతకు లక్షలాది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాం. గత ఏడేళ్లలోనే కొత్తగా ఆరు కోట్ల మంది ఉద్యోగులు ఈపీఎఫ్‌వో సంస్థలో చేరారు. 2017లో నిరుద్యోగం 6 శాతం ఉండగా... ఇప్పుడు 3 శాతానికి పడిపోయింది. అంతరిక్షం, డ్రోన్స్, గేమింగ్ సెక్టార్లలో ఉద్యోగాల వెల్లువ నడుస్తోంది. డిజిటల్ విప్లవంతో విస్తృత ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయి. రికార్డుస్థాయిలో 1.25 లక్షల స్టార్టప్‌లు ఏర్పడ్డాయి. ఎన్నికల అనంతరం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వంద రోజుల్లోనే యువత కోసం ఒక ప్రణాళిక ప్రకటిస్తాం. దేశవ్యాప్తంగా యువత నుంచి తీసుకుంటున్న సూచనల ఆధారంగా వారి ఉజ్వల భవితకు బాటలు వేస్తాం.

### ఎన్నికల ప్రచారానికి తానే కేంద్ర బిందువు కావడంపై...

ఎన్నికల ప్రచారామంతా నేనే ప్రధాన కేంద్రంగా నడుస్తోందని ప్రతిపక్షాలు దూష్ప్రచారం చేస్తున్నాయి. మా టీమ్‌లో ప్రతిఒక్కరూ తమ శక్తిమేరకు శ్రమపడుతున్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రధాన మంత్రిగా నేను ఎంత ముఖ్యమో సాధారణ కార్యకర్త కూడా అంతే ముఖ్యం. ప్రధానిగా నాపై ప్రజలు కొంత ప్రత్యేక దృష్టిపెట్టినా, స్థానిక లోక్‌సభ అభ్యర్థుల చరిత్ర కూడా ప్రజలకు ముఖ్యం. జాతీయ అజెండాతో నేను ప్రజలకు దగ్గర అవుతుంటే, స్థానిక విషయాలు, ప్రజల స్థానిక సమస్యలు, పరిష్కారాల పట్ల మా లోక్‌సభ అభ్యర్థులు ప్రజలతో మమేకమౌతారు.

### వారణాసి అభివృద్ధిపై

వారణాసి అత్యంత పురాతనమైన, ఘనమైన చరిత్ర కలిగిన నగరం. దీంతో పాటు తూర్పు ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల ఆర్థిక వికాసానికి కేంద్రకం వంటిది. గత పదేళ్లలో కాశీని ఒక గొప్ప అధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చదిద్దగలిగాం. పట్టణ రహదారులు పరిశుభ్రత, మార్కెట్లు, రైల్వే స్టేషన్లు ఇతర ప్రధాన కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాం.

గతంలో కంటే పలురెట్లు ఎక్కువగా పర్యాటకులు ఇప్పుడు కాశీకి వస్తున్నారు. దీంతో నగరమంతటా ఉపాధి అవకాశాలు బాగా లభిస్తున్నాయి. కొత్తగా టీసీఎస్ భవన నిర్మాణం జరిగింది. బానస్ డెయిరీ ఏర్పాటైంది. వ్యాపార ప్రోత్సాహక కేంద్రాలను ఏర్పాటు చేసి చేనేత వారికి కొత్త పరికరాల కోసం ముద్రా రుణాలు ఇస్తున్నాం. ఈ చర్యలతో కాశీ చుట్టపక్కల ప్రాంతాల్లో కూడా అభివృద్ధి జరుగుతుంది.

### బీజేపీ గెలుపుతో ప్రజాస్వామ్యానికి ముప్పా?

ఇదంతా కాంగ్రెస్‌తో కూడిన ప్రతిపక్ష కూటమి దుష్ప్రచారం. ఈ ప్రయత్నం గతంలో పనిచేసింది గానీ ఇప్పుడు కాదు. సోషల్ మీడియా బాగా విస్తరించిన నేటి తరుణంలో ఇలాంటి దుష్ప్రచారాలకు సంబంధించిన వాస్తవాలు నిమిషాల్లోనే ప్రజలకు తెలుస్తాయి. రఫేల్ విమానాల కొనుగోలు గురించి వారు చేసిన దుష్ప్రచారం ఏమాత్రం పనిచేయలేదు. గతంలో ఎమర్జెన్సీని విధించి ప్రజలను బాధించిన కాంగ్రెస్ చరిత్ర అందరికీ తెలుసు.

ప్రజలు ఆ పార్టీ గురించి పట్టించుకోవడం మానేశారు. భారత రాజ్యాంగాన్ని ఎక్కువసార్లు ఇష్టారీతిన మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వాలని ప్రజలకు తెలుసు. మొట్టమొదటి రాజ్యాంగ సవరణతో అప్పటి ప్రధాని నెహ్రూ ప్రజల వాక్ స్వాతంత్ర్యాన్ని కట్టడి చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ హయాంలో రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను ఎడాపెడా రద్దు చేశారు. ప్రజాస్వామ్యం పట్ల కాంగ్రెస్, ప్రతిపక్ష కూటమి మొసలికన్నీరు కారుస్తుంది.

### తన ఫిట్‌నెస్‌పై...

ప్రజలకు సేవ చేయాలన్న తపనే నాకెంతో ఉత్సాహన్ని ఇచ్చి నన్ను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఏదో ఉన్నత దైవశక్తి ప్రజల మంచి కోసం పాటుపడమని నన్ను ఆశీర్వదించిందని నేను నమ్ముతాను. ఒక ప్రత్యేకమైన బాధ్యతను, కర్తవ్యాన్ని నెరవేర్చడానికి భగవంతుడు నన్ను ఒక సాధనంగా ఎంచుకున్నాడని నేను బలంగా విశ్వసిస్తాను. ఆ లక్ష్యంగా దిశగా నిరంతరం కృషి చేస్తున్నాను. అదే నా ఆరోగ్య రహస్యం.

*(ఆంగ్ల పత్రిక టైమ్స్ ఆఫ్ ఇండియాకు ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన ఇంటర్వ్యూ సారాంశం)*

చైతన్యరథం

# వైసీపీ ఎమ్మెల్యే పిల్లిమొగ్గలు!




- లొంగిపోతున్నట్టు లీకులిస్తూ రెండోరోజూ హైడ్రామా
- నరసరావుపేట కోర్టువద్ద పోలీసుల పడిగాపులు
- నిన్నటి నుంచీ గాలింపులోనే నిమగ్నమైన బృందాలు
- గురువారం సాయంత్రానికీ దొరకని పిన్నెల్లి ఆచూకీ
- నాటకీయఫక్కీలో హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్
- జూన్ 6 వరకూ పిన్నెల్లిపై చర్యలు వద్దన్న హైకోర్టు
- వ్యవస్థలను ప్రభావితం చేస్తున్నారంటూ విపక్షం ఆగ్రహం

అమరావతి (చైతన్య రథం): ఈవీఎంను ధ్వంసం చేసి తీవ్రనేరంలో ఇరుక్కున్న మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్ట్‌నుంచి బయటపడటానికి ఎన్ని పిల్లిమొగ్గలేయాలో అన్నీ వేస్తున్నాడు. గత 48గంటలుగా పోలీసుల కళ్లు గప్పి తప్పించుకు తిరిగిన పిన్నెల్లి.. ఎట్టకేలకు గురువారం హైకోర్టులో ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పిన్నెల్లిని అరెస్ట్ చేయడానికి రాష్ట్ర పోలీస్ వ్యవస్థ ప్రదర్శించిన ప్రతాపానికి చివరకు బ్రేకుపడింది. సినీఫక్కీని తలపించేలా 48 గంటలపాటు సాగిన పిన్నెల్లి అరెస్ట్ డ్రామా ఉత్కంఠ రేకెత్తించిందనే చెప్పాలి. జూన్ 6 వరకు మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం ఆదేశించింది. పోలింగ్ రోజు ఈవీఎంను ధ్వంసం చేసిన కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న పిన్నెల్లి గురువారం ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం పిన్నెల్లి సహా పోటీ చేసిన అభ్యర్థుల ముందస్తు బెయిల్‌పై పైవిధంగా ఆదేశాలు జారీ చేసింది. గురువారం హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో.. ఈవీఎం ధ్వంసం కేసులో ఎమ్మెల్యే పిన్నెల్లికి తాత్కాలికంగా ఊరట లభించినట్టే.

## ఇదీ నిన్నటి కథ

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజు (మే 13)న మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని రెంటచింతల మండలం పాల్వాయిగేటు (పోలింగ్ కేంద్రం 202)లో ఈవీఎం, వీవీ ప్యాట్లను మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ధ్వంసం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగుచూడటం తెలిసిందే. బూత్‌లోకి నేరుగా వెళ్లిన ఎమ్మెల్యే పిన్నెల్లి.. బహిరంగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లను ధ్వంసం చేసిన ఘటన వీడియోల్లో రికార్డయ్యింది. ఏపీలో తలెత్తిన ఎన్నికల హింస నిగ్గుతేల్చేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిట్‌ను ఏర్పాటు చేయమంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించే వరకూ.. పిన్నెల్లి వ్యవహారం బయటకు పొక్కలేదు. ఈసీ ఆదేశాల మేరకు సిట్ ఏర్పాటైందన్న సమాచారం తెలియడంతో.. తన నేరం బయటపడుతుందన్న భయంతో అప్పటికి హౌస్ అరెస్ట్‌లోవున్న పిన్నెల్లి.. పోలీసుల కళ్లుగప్పి పిన్నెల్లి పరారయ్యారు. పిన్నెల్లి దుశ్చర్య వీడియో రూపంలో బయటకు పొక్కడం, మరోపక్క పిన్నెల్లి వ్యవహారం కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి వెళ్లడంతో.. ఈసీ నిప్పులు చెరగడం తెలిసిందే.

రాష్ట్ర వ్యవస్థలకు చివాట్లు పెట్టడమే కాకుండా, తీవ్ర నేరానికి పాల్పడిన ఎమ్మెల్యేను తక్షణం అరెస్ట్ చేయమంటూ ఈసీ ఆదేశాలు జారీ చేయడం దగ్గర్నుంచీ రాష్ట్రంలో పెద్ద డ్రామాకు తెరలేచింది. అప్పటికే పరారైన పిన్నెల్లిని అరెస్ట్ చేసేందుకు ఎనిమిది పోలీస్ బృందాలు రంగంలోకి దిగడం.. కాసేపు దొరికాడని, కాసేపు దొరకలేదంటూ రకరకాల లీకులతో బుధవారం మొత్తం పిన్నెల్లి గాలింపు డ్రామాను రక్తికట్టించారు. పక్క రాష్ట్రానికి పారిపోయి ఉంటాడని, వీసా అవసరం లేని దేశానికి దాటేసి ఉంటాడని.. ఇలా బుధవారం అర్ధరాత్రికి కూడా పిన్నెల్లి ఆచూకీని అనుమానాలకే పరిమితం చేసేశారు. గురువారం తెల్లారిన దగ్గర్నుంచీ మళ్లీ పిన్నెల్లి డ్రామా మొదలైంది.

## రెండోరోజూ లీకులతో సాగిన సస్పెన్స్ డ్రామా

ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కోర్టులో లొంగిపోతున్నారన్న లీకులు గురువారం ఉదయం నుంచే ప్రచారానికి నోచుకోవడంతో.. పల్నాడు జిల్లా నరసరావుపేట పోలీసులు అప్రమత్తమయ్యారు. నరసరావుపేట కోర్టు ఆవరణలో పోలీసులు పహారా మొదలెట్టారు. మరోపక్క ఎస్పీ, డీఎస్పీల సారథ్యంలోని 8 ప్రత్యేక బృందాలు పిన్నెల్లి వెతుకులాట పనిలోనే నిమగ్నమయ్యాయి. బుధవారం తెలంగాణలోని సంగారెడ్డి సమీపంలో పిన్నెల్లి పోలీసుల కళ్లుగప్పి తప్పించుకున్నారన్న కథనాల నేపథ్యంలో.. పిన్నెల్లి కోర్టుకు హాజరైతే అరెస్ట్ చేద్దామని ఇక్కడి పోలీసులు, దారిలో దొరికితే అరెస్ట్ చేద్దామని గాలింపు బృందాలు గురువారం సాయంత్రం వరకూ వేచి చూస్తూనే ఉన్నారు. అయితే, పిన్నెల్లి లొంగుబాటు కేవలం అనుమానం మాత్రమేనని ఎలాంటి స్పష్టమైన సమాచారం లేదని పోలీసులు చెప్తూ రావడం పలు అనుమానాలకు తావిచ్చింది. ఇదే సమయంలో అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకు పిన్నెల్లి హైకోర్టులో ముందస్తు బెయిల్‌కు లంచ్ మోషన్ పిటీషన్ పెట్టుకున్నట్టు సమాచారం పొక్కడంతో.. అరెస్ట్ డ్రామాకు కొత్త ట్విస్ట్ వచ్చినట్టయ్యింది.

## ముందస్తు బెయిల్‌పై హైకోర్టులో విచారణ

పిన్నెల్లి ముందస్తు బెయిల్ పిటీషన్‌పై గురువారం ఏపీ హైకోర్టులో విచారణ సాగింది. విచారణలో పిన్నెల్లి తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ.. ట్విట్టర్‌లో నారా లోకేశ్ పోస్టు చేసిన ఈవీఎం ధ్వంసం వీడియో ఆధారంగా కేసు నమోదు చేసినట్టు కోర్టు దృష్టికి తెచ్చారు. నోటీసులు ఇవ్వకుండా అరెస్టుకు వెళ్లడం సరికాదంటూనే, పిన్నెల్లిని అరెస్ట్ చేయాలని ఈసీ నేరుగా ఆదేశాలు ఇవ్వడంపట్లా అభ్యంతరం వ్యక్తం చేశారు. పైగా గుర్తు తెలియని వ్యక్తులు ఈవీఎం ధ్వంసం చేశారని పోలింగ్ ఆఫీసర్ చెప్పారిన, పోలీసులు నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్‌లోనూ ఇవే అంశాలు ఉన్నాయని కోర్టు దృష్టికి తెచ్చినట్టు తెలుస్తోంది. ట్విట్టర్‌లో పోస్టు చేసిన వీడియో మార్ఫింగ్ వీడియో అయ్యే అవకాశం లేకపోలేదన్నారు. ఏడేళ్లలోపు శిక్షపడే సెక్షన్లతో కేసు నమోదు చేసినా పోలీసులు నోటీసు ఇవ్వొచ్చని, అలా చేయకుండా నేరుగా అరెస్ట్‌కు ఉపక్రమించడం అభ్యంతరకరమని పిన్నెల్లి తరపు లాయర్ వాదనలు వినిపించారు.

కేసు పరిస్థితిని సత్వరం పరీక్షించి.. వచ్చే నెల 4న కౌంటింగ్ ముగిసే వరకు పిన్నెల్లిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కోర్టుకు విజ్ఞప్తి చేసినట్టు సమాచారం. పిన్నెల్లికి ముందస్తు బెయిల్ ఇచ్చే విషయంలో ఏ షరతులు వర్తిస్తాయో చెప్పాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను ఆదేశించిన జడ్జి.. చివరిగా పిన్నెల్లి సహా ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల ముందస్తు బెయిల్ పిటీషన్లపై కీలక ఆదేశాలిచ్చారు. జూన్ 5 ఉదయం 10 గంటల వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశిస్తూ.. తదుపరి విచారణ జూన్ 6కి వాయిదా వేశారు. అలాగే, సాక్షులను ప్రభావితం చేయకూడదంటూ అభ్యర్థులకు షరతు విధిస్తూనే, అభ్యర్థులపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఈసీని హైకోర్టు ఆదేశించడం గమనార్హం.

## రేపు కౌంటిగ్ పరిస్థితేంటి?: దేవినేని ఉమ

ఎమ్మెల్యే పిన్నెల్లి ఈవీఎంని ధ్వంసం చేయడాన్ని సీఈసీ తప్పుపడితే.. వైసీపీ నేతలందరరూ సమర్థిస్తుండటంపట్ల మాజీ మంత్రి దేవినేని ఉమ ఆగ్రహం వ్యక్తం చేశారు. పిన్నెల్లి తిరిగిన బూత్‌ల దగ్గర కేంద్ర బలగాలు ఎందుకు లేవని ప్రశ్నిస్తూ.. అన్నింటికీ కారణం సీఎస్ జవహర్‌రెడ్డి వ్యవహార శైలేనని



దుయ్యబట్టారు. తీవ్ర నేరం చేసిన పిన్నెల్లికి ఇప్పుడు బెయిల్ మంజూరు చేస్తే.. కౌంటింగ్ సమయంలో ఇంకా ఏంచేస్తాడోనన్న ఆందోళన వ్యక్తం చేశారు. వెబ్ కాస్టింగ్ వీడియోలు బయటకు రావడంపై సిట్ విచారణ చేస్తోందని మాజీ మంత్రి దేవినేని ఉమ వ్యాఖ్యానించారు.

## అధికారులపై సస్పెన్షన్ వేటు

మాచర్ల నియోజకవర్గం రెంటచింతల మండలం పాల్వాయిగేటు ఈవీఎం ధ్వంసం కేసులో ఇద్దరు అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. పోలింగ్ కేంద్రంలో ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా ఉన్న సత్తెనపల్లి జూనియర్ కళాశాల అధ్యాపకుడు సుబ్బారావును ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సస్పెండ్ చేశారు. పోలింగ్ అధికారిగా ఉన్న వెంకటాపురం జడ్పీ స్కూల్ అసిస్టెంట్ షహనాజ్ బేగంపైనా చర్యలు తీసుకున్నారు. ఈ ఇద్దరు అధికారులు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారని గుర్తించిన జిల్లా ఎన్నికల అధికారి ఈమేరకు చర్యలు చేపట్టారు.

## పిన్నెల్లి ఎక్కడ దాక్కున్నట్టు: జూలకంటి ఎద్దేవా

చట్టం, ప్రజాస్వామ్యంపై మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి గౌరవం లేదని తెదేపా నేత జూలకంటి బ్రహ్మారెడ్డి విమర్శించారు. గంటలో మాచర్ల వస్తానన్న ఆయన.. ఇప్పుడెక్కడ దాక్కున్నారని ఎద్దేవా చేశారు. ఆయన పరారీ



వెనక సజ్జలవంటి పెద్దల సహకారం ఉందని ఆరోపించారు. పోలీసులు కూడా ఆయన పరారీకి అన్నివిధాలా సహకరించారన్నారు. పాల్వాయి, కేపీగూడెం, మాచర్ల దాడులపై నామమాత్రపు సెక్షన్లతో కేసులేంటని ప్రశ్నించారు. కేపీగూడెంలో తెదేపా ఏజెంట్లుగా కూర్చున్న గిరిజనుల్ని కొట్టారని తెలిపారు. గాయపడిన వారిని పరామర్శించేందుకు వెళ్తుంటే పోలీసులు అడ్డుకుని గృహనిర్బంధం చేశారని మండిపడ్డారు. అతి త్వరలోనే మాచర్ల వెళ్లి బాధితులను కలిసి న్యాయం చేస్తామన్నారు. తెదేపా నేతలు నక్కా ఆనందబాబు, కనపర్తి శ్రీనివాస్‌లను, గొల్లపూడిలో మాజీ మంత్రి దేవినేని ఉమ, విజయవాడలో తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్యను పోలీసులు గృహ నిర్బంధం చేశారు.

## పోలీస్ అసమర్థతకు నిదర్శనం

పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పరారీ పోలీసుల అసమర్థతకు నిదర్శనమని తెదేపా నేత ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. నిందితులకే పోలీసులు పహారా కాస్తారని మరోసారి నిరూపించారన్నారు. 'ఈసీ ఆదేశించినా అరెస్టు చేయకుండా ఎవరి కళ్లకు గంతలు కడుతున్నారు?



జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే పిన్నెల్లిని పోలీసులే విహారయాత్రకు పంపినట్లుంది. ఆయన్ను ఏపీ పోలీసులు అరెస్టు చేయరు. డీజీపీ, పోలీసులు వైకాపా ఆదేశాల మేరకు పనిచేస్తున్నారు. ఈసీ ఇకనైనా వారి నిజస్వరూపం తెలుసుకోవాలి. సీబీఐని రంగం లోకి దించాలి. పిన్నెల్లిని పట్టుకోలేని వారికి చలో మాచర్లను అడ్డుకునే హక్కు ఎక్కడిది? ఆయన్ను తప్పించడంలో మొదట్నుంచీ అధికారుల పాత్ర సుస్పష్టం' అని ప్రత్తిపాటి ఆరోపించారు.

## ఇప్పటికైనా సీఎస్‌ను తప్పించాలి

**- కనకమేడల డిమాండ్**



## విజయవాడలో ప్రధాని రోడ్‌షోలో
# భద్రతా వైఫల్యంపై కేంద్రం సీరియస్

- ప్రారంభానికి ముందు, ముగింపులో డ్రోన్ల కలకలం
- ఒక డ్రోన్‌ను నిర్వీర్యం చేసిన ఎస్పీజీ సిబ్బంది
- ఇది కచ్చితంగా భద్రతా వైఫల్యమేనన్న కేంద్ర హోం శాఖ

## రాష్ట్రంలో రెండు రోజులు భారీ వర్షాలు



# శభాష్ ఉపేంద్ర

## ఎవరెస్ట్ ఎక్కిన పేద మత్స్యకార కుర్రాడి ఘనత

## మనందరికీ గర్వకారణం: చంద్రబాబు





# పిన్నెల్లిని పోలీసులే తప్పించారు

- ఈవీఎం ధ్వంసం చేస్తే అరెస్ట్ చేకుండా గృహనిర్బంధమా?
- ఫిర్యాదుకు రెండు రోజుల సమయమా?
- స్టాంపులు, గెజిటెడ్ సంతకాలు లేకున్నా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను పరిగణనలోకి తీసుకోవాలి
- టీడీపీ కార్యకర్తల్ని బెదిరిస్తున్న మంత్రి కాకాణిని వెంటనే అరెస్ట్ చేయాలి
- సీఈఓకు టీడీపీ నేతల ఫిర్యాదు



## బెంగళూరు రేవ్ పార్టీ...
# 86 మందికి డ్రగ్ పాజిటివ్

- తెలుగువారికీ కూడా..
- నోటీసులు పంపిన బెంగళూరు పోలీసులు



# బయోటెక్నాలజీతో బంగారు భవిష్యత్తు

బయోటెక్నాలజీ అనేది అత్యంత అభివృద్ధి చెందుతున్న అధ్యయన రంగాలలో ఒకటి. ఇది తరచుగా ఐటీ తర్వాత పరిశ్రమ యొక్క తదుపరి దిగ్గజం అని పిలుస్తారు. బయోటెక్నాలజీ అనే పదాన్ని మొదటగా 1919లో 'కార్ల్ ఎరికే' ఉపయోగించారు. వేదకాలంలోనే జీవశాస్త్ర ప్రక్రియలను ఉపయోగించి ఆహార అన్వేషణ కొనసాగించారు. ఆధునిక ప్రపంచంలో మానవుడు సగటు జీవి. ఆహార అన్వేషణ కోసం జీవ, ఆహార శాస్త్రాల్లో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారు. జీవసాంకేతిక శాస్త్రం అనే భావనను 21వ శతాబ్దంలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. జంతువులు,మొక్కల్లో కోరిన మార్పులు చేయడం లేదా వివిధ ప్రయోజనాల కోసం సూక్ష్మజీవులను ఉత్పత్తి చేయడం, ఆర్థిక పరంగా వాటిని ఉపయోగించడాన్ని (బయోటెక్నాలజీ) జీవసాంకేతికశాస్త్రమని అంటారు. దీని అధ్యయనం అనేక రకాల ఆహార పదార్థాల అన్వేషణ కోసమే కాకుండా అనేక రకాలుగా వ్యాపిస్తున్న వ్యాధుల నివారణకు మార్గం చూపుతోంది.

క్రొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానుండటంతో విద్యార్థులు భవిష్యత్ కోసం ఎలాంటి కోర్సులు ఎంచుకుంటే ఉపాధి అవకాశాలు ఎక్కువగా 'అభిప్రాయనే దానిపై నిపుణుల సలహాలు, సూచనలు తీసుకుంటుంటారు. నేడు బయో టెక్నాలజీ రంగంలో విద్య, ఉపాధి అవకాశాలు విస్తారంగా ఉన్నాయి. ఫార్మాస్యూటికల్, డయాగ్నోస్టిక్, అగ్రి కల్చర్, ఎన్విరాన్ మెంటల్ తదితర రంగాలకు ఉపకరించే ఉత్పత్తులను బయోటెక్నాలజీ అభివృద్ధి చేస్తోంది. దీనిలో రసాయన శాస్త్రం, గణితం, ఇంజనీరింగ్‌తో పాటు ఆరోగ్యం, వైద్యం, వ్యవసాయం, పశుసంవర్ధకం, పర్యావరణం, కణ జీవశాస్త్రం, మెడికల్ బయాలజీ తదితర అంశాలున్నాయి. మొక్కలు, జంతు వులకు సంబంధించిన ఉన్న సమాచారాన్ని అభివృద్ధి పరిచి, మానవాళికి మేలు చేకూర్చడంలో బయోటెక్నాలజీ ముఖ్యపాత్ర పోషిస్తోంది. అందుకే బయోటెక్నాలజీని 21వ శతాబ్దపు అత్యంత ముఖ్యమైన అనువర్తిత విజ్ఞాన శాస్త్రంగా శాస్త్రవేత్తలు అభివర్ణిస్తున్నారు. ఈ నేపథ్యం లో బయోటెక్నాలజీ రంగంలో విద్య, ఉపాధి, పరిశోధనల్లో గల అవకాశాలను గురించి తెలుసుకుందాం.

## ఎన్నో ప్రయోజనాలు



ఇంటర్మీడియట్ సైన్స్ గ్రూప్ (ఎంపీసీ/బైపీసీ) తీసుకున్నవారు ఇంటిగ్రేటెడ్ బయోటెక్నాలజీ చేయొచ్చు. అలాగే బీటెక్, బీఎస్సీ బయోటెక్నాలజీ చేసినవారు ఎంఎస్సీ బయోటెక్నాలజీ చేయవచ్చు. ఈ కోర్సు చేయడం వల్ల ఉపాధి అవకాశాలు విస్తారంగా ఉన్నాయి. ఫార్మాస్యూటికల్ డయాగ్నోస్టిక్, అగ్రికల్చర్, ఎన్విరాన్‌మెంటల్ తదితర రంగాలకు ఉపకరించే ఉత్పత్తులను బయోటెక్నాలజీ అభివృద్ధి చేస్తోంది. దీనిలో కెమిస్ట్రీ, మ్యాథ్స్, ఇంజనీరింగ్‌తో పాటు హెల్త్, మెడికల్, అగ్రికల్చర్, పశు సంవర్ధకం, పర్యావరణం, సెల్ బయాలజీ, మెరైన్ బయాలజీ తదితర అంశాలున్నాయి. మొక్కలు, జంతువులకు సంబంధించి ఉన్న సమాచారాన్ని అభివృద్ధి పరిచి, మానవాళికి మేలు చేకూర్చడంలో బయోటెక్నాలజీ కీలకపాత్ర పోషిస్తుంది. జీవ సాంకేతిక పరిజ్ఞానంతో మనుషుల్లో వచ్చే జన్యుపరమైన వ్యాధులను తగ్గించేందుకు కొత్త వ్యాధి నిరోధకాలను తయారు చేస్తున్నారు. వివిధ వ్యాధులను తట్టుకునే సంకరజాతి మొక్కలను, జంతువులను వృద్ధి చేస్తున్నారు. ప్రత్యామ్నాయ ఇంధన వనరులను కనుక్కోవడం, అడవుల సంరక్షణ... జన్యుమార్పులను చేసి కొత్త జీవులను ఉత్పత్తి చేయడం, రకాల వర్గాలు, వ్యవసాయం, ఔషధం, తదితర రంగాల

పరిశోధనల్లో జీవసాంకేతిక శాస్త్ర పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నారు. పెరుగుతున్న ప్రాధాన్యం బయో టెక్నాలజీలో విద్య నభ్యసించడానికి మన దేశంలో అనేక కోర్సులు న్నాయి. ఈ పరిజ్ఞానాన్ని వివిధ పారిశ్రామిక రంగాల్లోనూ, వృత్తి రీత్యా వినియోగించడమన్నది ఈ కోర్సుకు మరింత ప్రాముఖ్యం పెరిగింది. కోర్సు ప్రాధాన్యం గురించి యువతలో చైతన్యం కలిగించేందుకు పలు సంస్థలు, విశ్వవిద్యాలయాలు కాలానుగుణంగా మార్పులు, చేర్పులు చేసి డిగ్రీ, పీజీ స్థాయిల్లో అనేక కోర్సులను అందిస్తున్నాయి.

## కోర్సు వివరాలు



ఇంటర్మీడియట్ సైన్స్ గ్రూప్ (ఎంపీసీ/బైపీసీ) వారికి ప్రవేశ పరీక్షల ద్వారా పలు ఐఐటీ సంస్థలు, యూనివర్సిటీలు బీటెక్, బీటెక్ ఇంటిగ్రేటెడ్ ఎంటెక్, ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నాయి. బయోటెక్ ప్రోగ్రాముల్లో ప్రవేశానికి GAT-B పేరిట ఉమ్మడి ప్రవేశ పరీక్షను ఇటీవల నిర్వహించారు. దేశంలోని యూనివర్సిటీలు ఈ ప్రవేశ పరీక్షలో సాధించిన ర్యాంక్ ఆధారంగా ఎంఎస్సీ బయోటెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశం కల్పిస్తున్నాయి. వివిధ యూనివర్సిటీలు బయోటెక్నాలజీలో ఎంఎస్సీ బయోటెక్నాలజీ, ఎంఎస్సీ అగ్రికల్చర్ బయోటెక్నాలజీ, ఎంటెక్ బయోటెక్నాలజీ, ఎంవీఎస్సీ బయోటెక్నాలజీ, ఎంఎస్సీ మెరైన్ బయోటెక్నాలజీ, ఎంఎస్సీ మెడికల్ బయోటెక్నాలజీ వంటి స్పెషలైజేషన్లను అందిస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో డిగ్రీ, పీజీ స్థాయిలో బయోటెక్నాలజీ కోర్సును యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, ఉస్మానియా, కాకతీయ, ఆంధ్రా, శ్రీ వెంకటేశ్వర, నన్నయ, శ్రీకృష్ణ దేవరాయ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, రాయలసీమ యూనివర్సిటీ, జేఎన్‌టీయూ హైదరాబాద్, జేఎన్‌టీయూ కాకినాడ, జేఎన్‌టీయూ అనంతపురం యూనివర్సిటీలు అందిస్తున్నాయి...

## ఉపాధి అవకాశాలు

బయోటెక్నాలజీ కోర్సు చేసిన డిగ్రీ, పీజీ విద్యార్థులకు మన దేశంతో పాటు విదేశాల్లోనూ ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రైవేట్ రంగంలో బెంగళూరు, ఢిల్లీ, గురుగ్రామ్‌లలో స్థాపించిన బయోటెక్ పార్కులు, హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, ఐసీఐసీఐ నాలెడ్జ్ పార్క్‌లాంటి పారిశ్రామిక కేంద్రాల్లో ఉద్యోగ అవకాశాలు ఉంటాయి. ఈ రంగంలో ఉపాధితో పాటు పరిశోధనలు పలు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలూ అండ నిస్తున్నాయి. బయోటెక్ అభ్యర్థులకు ఫార్మా, అగ్రికల్చర్, హార్టికల్చర్, డెయిరీ తదితర రంగాల్లో ఉపాధి అవకాశాలతో పాటు పరిశోధనలు చేసే అవకాశం ఉంది. ప్రముఖ సంస్థలైన రాబిస్, రాన్ బాక్సీ, హిందుస్తాన్ యూనిలీవర్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, బాయర్ గ్రూప్, ఇండో అమెరికన్ హైబ్రిడ్ సీడ్స్, బైకాన్ ఇండియా లిమిటెడ్, ఐటీసీఎల్, హిందుస్తాన్ యాంటీ బయాటిక్స్ తదితర సంస్థలు డిగ్రీ అర్హతతో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగాలు సైతం పొందవచ్చు. విద్యార్థులు ఎంత డిమాండ్ ఉన్న కోర్సు చదివినా సబ్జెక్టుపై పట్టు, నైపుణ్యాలు సంపాదించకపోతే ఉపాధి అవకాశాలు పొందడంలో ఇబ్బందులు తప్పవని గమనించాలి.



